కథ

# ఏ కన్నీటెనకాల....

శారదా అశోకవర్ధన్

బాలాజీ కళ్యాణ మండపం పట్టు చీరెల రెపరెపలతో, విరబోణుల కురులలోని విరజాజుల ఘుమఘుమలతో, అత్తరు పరిమళాలతో, అందాల పడతుల కులుకులతో, పడుచు పిల్లల హడావుడీ ఆర్భాటాలతో, కన్నె పిల్లల వయ్యారాల వొంపుసొంపులతో, కిటకిటలాడిపోతోంది.

పెళ్లి కొడుకుకీ, పెళ్ళి కూతురికీ మధ్య కట్టిన తెర జారిపోకుండా, అటూ ఇటూ అంచులు పట్టుకుని ఇద్దరు కుర్రాళ్ళు నుంచున్నారు. ధీమాగా వాళ్ళూ ఏదో ముఖ్యమైనది చేసేస్తూన్నట్టు ఫోజు పెట్టి మధ్య మధ్య తెర కొంచెం ఒదులుగా జార విడిచేసరికి పెళ్ళి కూతురు చూసి చూడనట్టు ముసి ముసి నవ్వులు నవ్వుతోంది. అదేదో మహాపరాధ్య మైనట్టు పురోహితుడూ తెర పైకి లాగి గట్టిగా పట్టుకోండి బాబూ అంటూ ఉరుములాంటి కేక పెట్టాడు. కుర్రాళ్లిద్దరూ ఉలిక్కిపడి వెంటనే తెర పైగి లాగి గట్టిగా పట్టుకున్నారు.

పార్థసారధి తన కళ్లకి అడ్డంగా వున్న నీటి పొరలని జేబు రుమాలతో తుడుచుకున్నాడు. దుఃఖం, సంతోషం రెండు కలిసి గుండె బరువుగా అనిపించింది. పది మందీ వున్నారన్న భావనే లేకపోతే పెద్దగా ఏడ్చేవాడేమో కాని, సభ్యత ముసుగులో కన్నీళ్లని కక్కలేక, దికమింగు కోవడానికి ప్రయత్నం చేశాడు. కానీ గుండెలో కాగి మరిగిపోతూ, లావాలా ఉబుసుకొస్తున్న ఆ కన్నీటి ప్రవాహాన్ని ఆపటానికి, అతనికి శక్తి చాలలేదు చేతి రుమాలు నోటకడ్డంగా పెట్టుకుని వెక్కిళ్ల నాపుకుంటున్నాడు.

"ఏరా? ఏమిటిరా ఈ ఏడుపు? అక్కడికి నీ ఒక్కడికే చెల్లెలున్నట్టు... ప్రపంచంలో ఏ ఆడపిల్లయినా ఇంతేరా? ఏదో ఒకరోజు కన్న వాళ్లనీ, వున్నావాళ్లనీ వదిలిపెట్టి పుట్టి పెరిగిన వాకిలి విడిచి కట్టుకున్న వాడితో వెళ్లిపోక తప్పదు. కన్న మమతా, పెంచిన మమతా తుంచుని, పంపించెయ్యాల్సిందే... అందుకే ఆడపిల్లల పెళ్లిలో, అదో రకమైన బాధ' 'పార్థసారధి భుజం మీద చెయ్యేస్తు అన్నాడు ప్రకాష్.

"పెళ్లయిపోతోంది కదూ?" కళ్లు తుడుచు కుంటూ అప్రయత్నంగా అన్నాడు పార్థసారధి.

ఒరేయ్ పార్థూ నీకు పిచ్చెక్కిందా? ఏమిటా ప్రశ్న? పార్థూ నిజంగా పిచ్చివాడిలాగా అనిపించాడు ఆ క్షణంలో ప్రకాశ్‌కి.

"మాంగల్యం తంతునానేనా... మమ జీవన హేతునా... భజంత్రీలూ, వాయించండి" పురోహితుడు కేకకి అలస్యం కాకుండా ఆనంద మానందమాయెనే అంటూ బాజా వాళ్ళు హుషారుగా వాయిస్తూంటే సిక్ బ్యాండు వాళ్లు 'పందిట్లో పెళ్లవుతున్నది కనువిందవు తున్నాదీ' మహా జోరుగా వాయించేస్తున్నారు. రెండూ కలిపి చెవులు చిల్లులు పడుతూంటే, అక్షింతలు వర్షం కురిసినట్టు, జలజలా రాలుతున్నాయి. తమ పనైపోయినట్టు, ఇంకా ఒక క్షణం కూడా వుండలేనట్టు, అప్పుడే జనం తోసుకుంటూ వెళ్లిపోతున్నారు.

పార్థూ తలవంచుకుని కళ్లు గట్టిగా తుడుచుకుని మంటపం కేసి చూశాడు. పారిజాతం సిగ్గులు దాచుకోవడానికే మోనన్నట్టు తలవంచుకుని కూర్చుంద. మనోహర్ అమె మెడలో మూడు ముళ్లూ వేశాడు.

పార్థూ సంతోషంతో 'ప్రకాష్... మనోహర్ పుస్తె కట్టేశాడురా... ఇంకేం ఫరవాలేదు... మా పారిజాతం అదృష్టవంతురాలు" అంటూ ఏదో చెప్పుకుపోతున్నాడు.

ప్రకాశ్‌కి పార్థూ ప్రవర్తన చాలా వింతగా అనిపించింది. పార్థూ ఎందుకిలా ఉద్రేక పడు తున్నాడు? అనే ప్రశ్న కూడా ఉద్భవించింది. 'పార్థూ' నిన్ను చూస్తూ వుంటే, నీలో ఏదో ఆందోళన కనబడుతోందిరా. ఏమిటో చెప్పు?' అన్నాడు పార్థూని లాలిస్తున్నట్టుగా, అతని భుజాలు పట్టుకుని చెప్తా వుండు ముందు ఆ అక్షింతలు వేసొద్దాం రా" అంటూ, చెయ్యి పట్టుకుని లాక్కుపోయాడు మంటపం దగ్గరికి.

ప్రకాష్, పార్థూ చిన్నప్పటి నుంచీ

క్లాస్‌మేట్స్, బెంచి మేట్స్. ఇద్దరూ అనుకోకుండా ఇంజనీర్లే అయ్యారు. అయితే ఉద్యోగాలు వస్తే, పార్థుకి బి.హెచ్.ఇ.ఎల్. హైదరాబాద్‌లో ఉద్యోగం వచ్చింది. దాంతో విధిలేక వారు విడి పోయారు. కొత్తలో వారానికో ఉత్తరం చొప్పున రానుకునేవారు. రాను రాను నెలకో ఉత్తరం చొప్పున, ఇప్పుడు అర్నెల్లుకో, ఏడాదికో ఉత్తరాలు రానుకుంటున్నారు. అయినా ఆ ఉత్తరాల్లో ఏడాదికి సరిపోయే విశేషాలు వుంటాయి.

అయితే ఈ మధ్యన ప్రకాష్ కంపెనీ తరపున జర్మనీలో ఒక సంవత్సరం ట్రైనింగ్ వెళ్లి పోవడంతో పార్థు విశేషాలేమీ తెలీలేదు. తను ఇండియాకి తిరిగొచ్చిన వారానికే, ఈ శుభలేక వొచ్చింది. పారిజాతం తననీ పార్థు లాగే చూసేది. 'ప్రకాష్ అన్నయ్యా, ప్రకాష్ అన్నయ్యా' అంటూ ఒక్క క్షణం ఒదిలిపెట్టేది కాదు. అందుకే, అలసటగా వున్నా పెళ్లికి ప్రయాణమయ్యాడు. ప్రకాష్ పార్థు ప్రవర్తన అంతా అయోమయంగా అనిపించింది ప్రకాష్‌కి.

అక్షింతలు వేసి ఆశీర్వదించొచ్చారు ప్రకాష్ పార్థులు. అంతలో భోజనాల హడావుడి. స్నేహితులిద్దరికీ, మాట్లాడుకోవడానికి టైము దొరకలేదు.

భోజనాలయ్యాక, అందరూ తలోచోటా గుంపులు గుంపులుగా కూర్చొని పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. భోంచేసి వెళ్లిపోగా మిగిలిన వాళ్ళు ప్రకాష్, పార్థులు కూడా ఒక చోట స్థలం చూసుకుంటూ, మూలగా కూర్చున్నారు. ఎదురుగుండా మరో రెండు కుర్చీల మీద కాళ్లు చాపుకుని విశ్రాంతి తీసుకుంటూ:

"ఇప్పుడు చెప్పరా.. నీ మనసులోని బాధేమిటో. ఇందాకటి నుంచీ తెగ యిదై పోతున్నావు. భరించలేకపోతున్నాను" అంటూ అన్నాడు ప్రకాష్ వక్కపొడి తీసి నోట్లో వేసుకుంటు.



పార్థూ మొహం సీరియస్‌గా మారిపోయింది. మెల్లగా చెప్పడం మొదలెట్టాడు.

"ఒరేయ్. మీకు పారూ తెలునుగా చిలిపితనం. చలాకీతనం, మంచితనం కలిపి రంగరించుకున్నట్టు ఎలా చురుకుగా ఉండేది. పారులో పెద్ద అందం లేకపోయినా ఆకర్షణ వుంది కదూ" ప్రకాష్ కళ్ళల్లోకి చూస్తూ అడిగాడూ పార్థు.

ప్రకాష్‌కి పార్థూని చూస్తే ఒళ్లు మండుకొస్తుంది.

"ఏంరా పారూని నాకు కొత్తగా పరిచయం చేస్తున్నావా, నేనెప్పుడూ చూడనట్టు, ఒరేయ్ పారిజాతం నాకూ చెల్లెలేరా. పారూని చూసి నేనంత గర్వపడుతానో తెలుసా?" అన్నాడు చిరుకోపం ప్రదర్శిస్తూ.

ప్రకాష్ నేనెందుకు చెప్పడం? నాకు తెలును నీకు పారు స్వంత చెల్లెలులాంటిదని. ఎందుకు చెప్తున్నానంటే, ఏ విషయాలు చూసి మనం గర్వపడ్డామో అవే ఆమెకి శాపాలయ్యాయి.

'పార్థూ, ఏమిటి నువ్వంటున్నది?' కంగారుగా అడిగాడు ప్రకాష్.

పారూకి గలగలా మాట్లాడటం, కిలకిలా నవ్వడం, ధైర్యంగా వున్నది వున్నట్టు అనడం ఇవన్నీ ఉగ్గుపాలతో వచ్చిన విద్యలు. కల్మషం లేని కపటం తెలియని అమాయకురాలు కూడా. పారూ కాలు బయట పెట్టితే చాలు కాలేజీకి వెళ్ళేటప్పుడూ, వచ్చేప్పుడూ కూడా. ఈ పనీపాటా లేని రోడ్డు సైడు రోమియోలు, వెంటపడి బాడీ గార్డులా వెంట వచ్చేవారట. సాధారణంగా ఎప్పుడూ వంటరిగా వెళ్లేది కాదు... ఎక్కడికీ. కాలేజీకి కూడా దాని ఫ్రెండ్స్ ఒకరిద్దరు మన ఇంటికి వచ్చి అందరూ కలిసి

● ఆమెతో మాట్లాడుతున్నప్పుడు ఆమెలోని మంచితనం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. పైగా ఏ తప్పు చేయని ఆమెకి లోకం వేసిన శిక్ష నన్ను కరిగించింది.

వెళ్ళేవారు.

"ఊ... అసలు సంగతి తొందరగా చెప్పరా. ఇదంతా మామూలేగా. ఈ రోజున యాభై ఏళ్లావిడ వంటరిగా వెడుతూంటే, పదిహేనేళ్ల కుర్రాడు వెంటపడి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతాడు. అది మన సినిమాల ప్రభావమో, స్వాతంత్ర్యం యొక్క లక్షణమో అర్థం కాదు కానీ, ఎంత చదువుకున్నదైనా, ఎంత తెలివైనా, ఆడది ధైర్యంగా ఏ భయమూ లేకుండా

తిరగలేకపోతోంది. ఊ... చెప్పు... అసలేం జరిగిందో..." సహ భరించలేనట్టుగా మొహం పెట్టాడు ప్రకాష్.

పార్థు కళ్లలో నీళ్లు తిరిగాయి. జేబు రుమాలుతో కళ్ళు తుడుచుకున్నాడు.

"పారిజాతం ఇంటికొచ్చి ఆ వెధవలు వెంటపడి కూసిన కూతలు, తనూ తన ఫ్రెండ్సూ ఇచ్చిన సమాధానాలూ, అమ్మకీ, నాకూ చెప్పి పగలబడి నవ్వేది. అమ్మ భయపడిపోయి, పారుని కాలేజీకి పంపించొద్దని చెప్పేది

● కొత్తలో వారానికో ఉత్తరం చొప్పున రాసుకొనే వారు. రాను రాను నెలకో ఉత్తరం చొప్పున, ఇప్పుడు ఆర్నెల్లకో, ఏడాదికో ఉత్తరాలు రాసుకొంటున్నారు.

నాతో

అమ్మ మాటలకి నేనూ పారూ నవ్వుకునే వాళ్లంరా.

ఒరేయ్ ప్రకాష్.. నిజంగా పారుని కాలేజీకి పంపించకుండా వుంటే బాగుండేదిరా... మాట్లాడలేక గొంతు పూడుకుపోయి దుఃఖంతో, నోటికి జేబు రుమాలు అడ్డు పెట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చాడు పార్థూ.

"ఒరేయ్ పార్థు... ఊర్కోరా... నీ బాధ చూళ్ళేక పోతున్నాను. పారు వాళ్లలో ఎవరైనా ప్రేమించి పెళ్లి చేసుకుంటానందా? ఎందుకంటే ఈ రోజుల్లో మన వాళ్ళకి సినిమాలే కొలబద్ధలే పోయాయి. ఇలాగే రోడ్ల మీద ఏడిపించడం, గేలిచేయడంతో మొదలయి ఆ తరువాత వాళ్లు అమాంతంగా ప్రేమించుకోవడం జరుగుతుంది. పాపం మన పిల్లలు అవన్నీ నిజాలని, జీవితంలో కూడా అలా జరుగుతుందనీ ఆశపడి, కష్టాల పాలవుతారు. పార్థుని మాట్లాడించాలనీ, ఊరడించాలనీ ప్రకాష్ చాలా తమషాగా సినిమాల గురించి మాట్లాడుతూ వచ్చాడు.

అయినా పార్థూ ధోరణి మారకపోవడం చూసి "ఒరేయ్... త్వరగా చెప్పరా ఏం జరిగిందో? ఇంక నేను భరించలేకపోతున్నాను" అన్నాడు.

"చెప్తారా... నీతో చెప్పకుంటేనేగానీ, నా ఆవేదన చల్లారదు. విను, ఒకరోజు పారు తన ఫ్రెండింటికి వెళ్ళి వస్తోంది. కొంచెం పొద్దుపోయి చీకటి పడుతోంది. ఆ రోడ్డుమీద పెద్ద జన సమర్థం లేదు. ఆ సమయంలో ఎవడో రోజూ వెంటపడి తిరిగే బాడీగార్డు నోరు నొక్కి పక్కకి లాక్కుపోయాట్ట. ఆ మైదానంలో ఎగుడు దిగుడుగా తవ్వి వదిలిపెట్టిన, ఎత్తు పల్లాల మధ్య పడేసి... రేప్ చేశాడురా...'

బావురుమన్నాడు పార్థూ ఇంక చెప్పలేక...

ప్రకాష్‌కి గుండె బద్దలయిపోతున్నట్టనిపించింది. తల మీద పెద్ద పిడుగు పడ్డట్టయింది.

తనేం వింటున్నాడో తనకర్థం కానట్టనిపించి 'వాట్?' అన్నాడు అయోమయంగా.

"అవునురా. వింటూంటే మతిపోతుంది కదూ? చిరిగిన గుడ్డలతో, చింపిరి జుట్టుతో కన్నీరు చెంపల మీదుగా ప్రవహిస్తూవుంటే, పారుని కళ్లరా చూసిన నేను ఎలా బ్రతికున్నానో ఆశ్చర్యంగా వుంది.పారిజాతం నయం.... ఏ అఘాయిత్యమూ చేసుకోకుండా ఇంటికొచ్చింది" కంట తడి కనిపించకుండా తుడుచుకున్నాడు ప్రకాష్.

"అవును... ఇంటికెందు కొచ్చానోలుసా? నాకు అన్యాయం జరిగిందని చెప్పటానికి, అన్నయ్యా. పోలీసులకి చెప్పి మరే పిల్లకీ ఈ రకమైన అఘాయిత్యం జరగకుండా ఉండేందుకు. నేను చచ్చిపోతే ఈ లోకం, నువ్వూ, చివరికి అమ్మ కూడా నన్ను అపార్థం చేసుకుంటారు అన్నయ్యా. అందుకే వచ్చాను" అంటూ భోరుభోరున ఏడుస్తూన్న పారూని ఎలా ఓదార్చాలో, ఆ నిమిషంలో నేనేం చెయ్యాలో అర్థంకాక విలవిల్లాడిపోయానురా. ఆ సమయంలో నువ్వు ఇండియాలో వుండుంటే, నా బాధని సగం నీతో పంచుకునుండేవాణ్ణి."

"ఐ... కేన్... అండర్‌స్టాండ్... అంటూ ప్రకాష్ ఆప్యాయంగా పార్థు చేతిని తట్టాడు ఓదార్పుగా. ఇద్దరి మనసుల్లోనూ, మంటలు రేగినట్టు, ఆవేదన పొగలు కక్కుతోంది.

కథ



## రీమేక్ చిత్రాలకే ప్రాధాన్యం!

ఇప్పుడు తెలుగులో ఒక కొత్త చిత్రం నిర్మాణం ప్రారంభమైందంటే తొంభైశాతం ఆ చిత్ర కథ తమిళ చిత్రానిదై వుంటుంది. తమిళంలో హిట్ అయిన ప్రతి చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు. చిరంజీవి, వెంకటేష్, సుమన్, కృష్ణంరాజు, శోభన్‌బాబు, రాజశేఖర్ అందరూ ప్రస్తుతం తమిళ రీమేక్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఒకప్పుడు తెలుగు కథలను మిగతా భాషల్లో నిర్మించడానికి పరభాషా నిర్మాతలు ఉత్సాహం చూపేవారు. ప్రస్తుతం తెలుగులో క[illegible] కరువైనాయంటూ తమిళ కథలకి ఎగబడ్డారు మన నిర్మాతలు. పోటీ పెరగడంతో రీమేక్ హక్కుల కోసం పోటి పెరిగింది. తమిళ సినిమాని తెలుగువారికి అమ్మడంమంటే ఒక ఏరియాకి అమ్మడంలా తమిళ నిర్మాతలు భావిస్తున్నారు. డైరెక్ట్‌గా తెలుగులో నిర్మించిన చాలా చిత్రాలు ఫ్లాఫ్ కావడం కూడా ఈ పరిస్థితికి దోహదం చేసింది.

- నారాయణరాజు.

ఊ... తరువాత? అడిగాడూ ప్రకాష్. పార్థూ మొహంలో దుఃఖం పోయి బాధ ఒక రకమైన కోపం చోటు చేసుకున్నాయి.

"పోలీసు రిపోర్టిచ్చాను. దాంతో రచ్చకెక్కడమే కానీ, ఫలితం లేకపోయింది. ఇరుగూ, పొరుగూ దీన్నో అంటరానిదానిలా చూశారు. 'చెడిపోయిన పిల్ల అని'అందరూ ప్రచారం చేశారురా. పోలీసులు వాణ్ణి పట్టుకుంటే వాడెవరైనా సరే, చివరికి వాణ్ణే పెళ్ళికి చేసుకుంటానందిరా పిచ్చిపిల్ల. ఇరుగుపొరుగు వారి మాటలు వినలేక, వచ్చిన ప్రతి సంబంధం తిరిగిపోతూ వుంటే, పిచ్చిదై పోయిందిరా,పారిజాతం. అప్పటికి గాని జనానికి వాళ్ళకి దీనిపైన కక్ష చల్లారలేదు. అయ్యో పాపం పిచ్చిదై పోయింది అని సానుభూతి చూపిస్తూ, చేసిన ప్రచారం బంధువులనుకున్న వాళ్లూ, చుట్టు పక్కలవాళ్లూ, ఇంతా అంతా కాదురా. పారిజాతం సైకాటిస్టు చెలువరాజ్ నర్సింగ్ హోమ్ దాదాపు ఒక నెల రోజులుంది. ఇంటికి తీసుకురాగానే మళ్లీ అవే మాటలు మామూలుగా వున్న పారు మళ్లీ పిచ్చిదానిలా అయిపోయేది. అలా ఇంటికి నర్సింగ్ హోంకి తిరిగే వాళ్లంరా. ఒక్క నాతోనూ, అమ్మతోను, డాక్టరుతోను తప్ప ఇంకెవ్వరి తోటీ సరిగా మాట్లాడేదికాదు పారిజాతం.

"మనుమలంటే ఆమెకు పట్టుకున్న అసహ్యామే దీనికి కారణం" అన్నాడు డాక్టరు. తనని నిజంగా అభిమానించే వారితో తప్ప మా ఇద్దరి తోటే మాట్లాడుతుంది మామూలుగా " అన్నాడు. ప్రకాష్ మూగవాడిలా వింటున్నాడు పార్థూ చెప్పేదంతా.

అటువంటి సమయంలో దేవుడిలా కనిపించాడు మనోహరన్. మన ఊరు కాదు, మన భాష కాదు. మనోహర్ మెడికల్ రిప్రెజెంటేటివ్‌గా డాక్టర్ సెల్వరాజ్ దగ్గరికొచ్చే వాడు. అక్కడ పేషెంటుగా పారిజాతాన్ని చూశాడు.

ఆమె కథంతా తెలుసుకున్న మనోహరన్ పారిజాతంతో అప్యాయంగా మాట్లాడడం మొదలెట్టాడు. క్రమేణా, పారిజాతం అతనితో మాట్లాడడం మొదలెట్టింది. అతని స్నేహంలో పారిజాతం మామూలు మనిషవడం, డాక్టరు కూడా గమనించాడు. మనోహరన్ పారిజాతాన్ని పెళ్ళి చేసుకుంటానని చేప్పినప్పుడు ఒరేయ్ నాకు

అతనొక దేవుడిలా కనిపించాడురా "నిజమేరా? స్వార్థం నిండిపోయిన ఈ లోకంలో ఇంత త్యాగానికి ఒడిగట్టే మనుమలుండడం ఆశ్చర్యమే.

""'అదే అన్నాను మనోహరన్‌తో కన్నీళ్ళతో కాళ్ళు కడిగినా అతని ఋణం తీర్చుకోలేనని, అయితే అతను కేవలం జాలితో పారిజాతాన్ని పెళ్లి చేసుకోవడం నాకిష్టం లేదన్నాను.

దాని కతడు ఏమన్నాడో తెలుసా? చెప్పమన్నట్టు చూశాడు ప్రకాష్ పార్థూకేసి నిశ్చేష్టుడై అతడు చెబుతూన్నది వింటూ "పారిజాతం మీద నాకున్నది జాలి కాదు. ప్రేమ, ఆమె సంగతి డాక్టరు గారు చెప్పక మునుపే నర్సింగ్ హోంలో ఆమెను చూసినప్పుడు ఆమె వైపు ఆకర్షితుడనయ్యాను. ఆమె కథ విన్నాక ఆమెకు మరింత దగ్గరవ్వాలనిపించింది. ఆమెతో మాట్లాడుతున్నప్పుడు ఆమెలోని మంచితనం నన్ను ముగ్ధుణ్ణి చేసింది. పైగా ఏ తప్పు చేయని ఆమెకి లోకం వేసిన శిక్ష నన్ను కరిగించింది. ఎవడో చేసిన దుర్మార్గానికి అమాయకురాలు ఆహుతైపోవడం అన్యాయ మనిపించింది. అందుకు ఆమెపై ఏర్పడ్డ అభిమానం, ప్రేమా మరింత ధృవపడింది. నన్ను నమ్మండి పారిజాతాన్ని నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తు న్నాను అన్నాడు.

ప్రకాష్ అతని మాటలలోని సిన్సియారిటీ నన్ను ఆశ్చర్యంలో ముంచింది. పారిజాతాన్ని అతడి చేతుల్లో పెట్టడం నా కర్తవ్యం అనిపించింది. సరే నన్నానురా... అదీ సంగతి. ఇప్పుడు చెప్పు నా తాపత్రయానికీ, ఆందోళనకీ, ఆవేదనకీ అర్థం ఉందంటావా?"

ప్రకాష్ మౌనంగా కళ్లు తుడుచుకున్నాడు.

వచ్చటి మధుపర్కాలతో, చెట్టాపట్టా లేసుకుని మాట్లాడుకుంటూ, నవ్వులతో తేలిపోతూన్న పారిజాతం, మనోహరన్‌లు దూరం నుంచి వస్తూ ఒకరి కోసం ఒకరు పుట్టిన దేవతల్లా కనిపించారు ప్రకాష్‌కి.

మనస్ఫూర్తిగా, ఈ పెళ్లి నూరేళ్ల పంట కావాలని, ఆశీర్వదించాడు ప్రకాష్ రెండు చేతులూ పైకెత్తి దీవిస్తూ, బహుశ దేవతలు సంతోషించారేమో ఆనంద బాష్పాల్లా ఆకాశం వాన చినుకులు రాల్చింది. అప్పుడే అరవిరిసిన పారిజాతాలు అందంగా నేల మీద రాలి నట్టుగా

◆